క్లుప్తంగా

రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ రెడ్డిలకే కేటాయించాలి

పెద్దవూర : రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ పదవిని రెడ్డి సంఘం నాయకులకే ఇవ్వాలని ఆ సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ పేదరెడ్డిల హక్కుల కోసం పోరాటం చేసిన రెడ్డిసంఘం నాయకులకు గ్రామ స్థాయిలో వారి సాధక బాధలు తెలుసన్నారు. ఈ సమావేశంలో రెడ్డి సంఘం నాయకులు హన్మంతరెడ్డి, కృష్ణారెడ్డి, సుధాకర్‌రెడ్డి, రమణారెడ్డి, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

రైతు బంధుపై మాట మార్చిన ప్రభుత్వం

చింతపల్లి : రాష్ట్ర ప్రభుత్వం రైతు బంధుపై మాటమార్చిందని సీపీఎం మండల కార్యదర్శి ఉడుగుంట్ల రాములు ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీలను నెరవేర్చకపోగా కనీసం రైతులకు రైతు బంధు కూడా అందించలేదన్నారు. రైతు బంధు డబ్బులు పెంచుతామని హామీ ఇచ్చి ఎన్నికల్లో ఓట్లు వేయించుకున్న ప్రభుత్వం ఆ తర్వాత మాట మార్చిందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. సమావేశంలో ఎల్లయ్య, రాములు, సర్దార్, మల్లయ్య తదితరులున్నారు.

మద్యం పట్టివేత

పెద్దవూర : మండలంలోని పులిచర్లలో సోమవారం రాత్రి బెల్ట్ షాపులో 16 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ పి.వీరబాబు తెలిపారు. వివరాల ప్రకారం ఎలాంటి అనుమతులు లేకుండా దుకాణంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం వచ్చింది. దీంతో దుకాణంలో 23బీర్లు, 5వీస్కీ క్వార్టర్లు, హాఫ్ బాటిల్ వీస్కీ మద్యం కలిపి మొత్తం 16.22 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. షాపు నిర్వాహకుడిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : పరిమితికి మించి ఆటోలో ప్రయాణికులను ఎక్కించి నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్‌ఐ నారాయణరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని, నిర్లక్ష్యంగా ఆటో నడుపుతున్న రంగుండ్ల గ్రామానికి చెందిన బొడ్డు లింగయ్యపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

విద్యార్థి దశనుంచే క్రమశిక్షణ నేర్పాలి



తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న షీటీం పోలీసులు

మిర్యాలగూడ అర్బన్ : విద్యార్థి దశ నుంచే తల్లిదండ్రులు తమ పిల్లలకు క్రమశిక్షణ నేర్పాలని షీ టీం ఎస్‌ఐ కోటేష్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరిపై షీ టీం పోలీసుల నిఘా ఉందని చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా, మహిళలు, విద్యార్థినులను వేధించినా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు రాజేశ్వరి, మధు గిరిజన శక్తి రాష్ట్ర కార్యదర్శి మధునాయక్ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

పెద్దవూర : అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ పి.వీరబాబు మంగళవారం తెలిపారు. వివరాల ప్రకారం మండలంలోని పెద్దగూడెం గ్రామానికి చెందిన మర్రి పరమేష్ పెద్దగూడెం వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా సోమవారం రాత్రి ఇసుకను ట్రాక్టర్‌లో అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. అదేవిధంగా అనుముల మండలానికి చెందిన రావుల వెంకటయ్య సైతం ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా రాత్రి పూట అక్రమంగా ఇసుకను ట్రాక్టర్‌లో తరలిస్తుండగా పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించి ఇరువురిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

మిర్యాలగూడ : రాష్ట్రంలో పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పంచాయతీ సెక్రటరీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కోడిరెక్క శైలజ అన్నారు. మంగళవారం నూతనంగా తెలంగాణ పంచాయతీ సెక్రటరీ ఫెడరేషన్ జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుల ప్రొబేషనరీ కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణించాలని, అవుట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను తక్షణమే రెగ్యులర్ చేస్తూ ఓపీఎస్ వ్యవస్థను రద్దు చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శుల వ్యవస్థను రెండు గ్రేడ్‌లుగా విభజించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు పాల్గొన్నారు.

తలకు గాయం.. ప్రాణాపాయం

- రహదారుల్లో నిత్యం రోడ్డు ప్రమాదాలు
- తలకు గాయాలతో ఎక్కువ మంది మృత్యువాత
- నేడు వరల్డ్ హెడ్ ఇంజూరి అవేర్నెస్ డే



రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ద్విచక్ర వాహనదారులు (ఫైల్)

మిర్యాలగూడ : దేశంలో జరిగే రోడ్డు ప్రమాదాల్లో అత్యధికంగా తలకు గాయాలు అవుతున్నాయి. దీంతో ప్రతి ఏడాది వివిధ ప్రమాదాల్లో సుమారు 15లక్షల మందికి తలకు గాయాలు అవుతుండగా సుమారు లక్ష మందికిపైగా ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. అభివృద్ధి చెందిన దేశాల్లో తలకు జరిగిన ప్రమాదాల వల్ల ప్రతి 200మందిలో ఒకరు చనిపోతుండగా మన దేశంలో మాత్రం ప్రతి ఆరుగురిలో ఒకరు మృత్యువాత పడుతున్నారు. ప్రధానంగా తలకు జరిగిన ప్రమాదంపై సమాజంలో అవగాహన లేకపోవడంతో ఈ మరణాలు సంభవిస్తున్నాయి. దీనికి గాను ప్రతి ఏడాది మార్చి 20న వరల్డ్ హెడ్ ఇంజూరి ఎవర్నేస్ డేను నిర్వహించుకుంటున్నారు.

ప్రమాదాల్లో 60–70శాతం తలకు గాయాలు

60–70శాతానికి పైగా రోడ్డు ప్రమాదాల ద్వారానే తలకు గాయాలవుతున్నాయి. ప్రధానంగా అతివేగం, మద్యం సేవించి వాహనాలను నడపడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం, ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలను నడపడం, ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడంతో ప్రమాదాలు చోటు చేసకుంటున్నాయి. దీనికి తోడు భవనాలు, చెట్లు, స్తంభాలపై నుంచి కిందపడడం, చిన్నపిల్లలు ఆడుకునే సమయంలో కిందపడడం, తలపై బరువైన వస్తువులు పడడంతో ముఖ్యంగా భవన నిర్మాణ కార్మికులు, ఫ్యాక్టరీలో పనిచేసే కార్మికుల తలపై బలమైన రాళ్లు, బరువులు పడడంతో ఎక్కువగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.

తలకు గాయమైనప్పుడు సంభవించే ప్రమాదం..

తల గాయాలు మొదట చిన్నవిగా అనిపించినా కొన్ని సందర్భాల్లో తీవ్రమైన పరిమాణాలకు దారితీసే అవకాశాలు ఉంటాయి. కొన్ని క్షణాల నుంచి గంటల వరకు స్పృహ కోల్పోవడం, గందరగోళంగా అనిపించడం, మతిస్థిమితం లేకపోవడం, తలనొప్పి తగ్గకపోవడం, వికారంగా అనిపించడం, వాంతులు కావడం, ఫిట్స్ రావడం, ముక్కు చెవుల నుంచి రక్తం కారడం, కాళ్లు చేతులు కదిలించడంలో ఇబ్బందిగా ఉండడం, ఇలాంటి పరిస్థితులు చాలా ప్రమాదకరం. వీటితో పాటు చిన్నపిల్లల్లో, వృద్ధుల్లో, రక్తం పలుచబడే మందులు వాడేవారు తలకు గాయాలైన వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి.

శస్త్ర చికిత్స ఎప్పుడు అవసరం..

తీవ్రమైన రక్తస్రావం (ఎపిడ్యూరల్ హెమరేజ్, సబ్ డ్యూరల్ హెమరేజ్) జరిగి మెదడులో ఒత్తిడి పెరుగుతున్నప్పుడు, తీవ్రమైన పుర్రె గాయాలకు– పుర్రె ఎముక వరకు మెదడు, రక్తనాళాలపై ఒత్తిడి కలిగినప్పుడు, పదునైన వస్తువులు మెదడుకు గుచ్చుకున్నప్పుడు, రక్తస్రావం తరువాత మెదడులో నీళ్ల నిలిచి ఒత్తిడి కలిగిన సందర్భంలో తప్పనిసరిగా శస్త్రచికిత్స చేయాలి.

తల గాయాలను నిర్లక్ష్యం చేయొద్దు



“ వాహనదారులు ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం, మద్యం సేవించి, ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడంతో జరిగే రోడ్డు ప్రమాదాలతో తలకు గాయాలవుతుంటాయి. తప్పనిసరిగా రోడ్డు నియమాలను పాటించాలి. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు కింద పడకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. తలకు గాయమై చికిత్స పొందిన తరువాత గాయం తీవ్రతను బట్టి స్వల్పకాలిక లక్షణాల నుంచి దీర్ఘకాలిక సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ప్రమాదం తరువాత పేషెంట్ స్పృహలో ఉన్నాడో లేడో పరీక్షించాలి. శ్వాస, పల్స్ కంట్రోల్ చేయాలి. తీవ్రతను బట్టి సిటీ స్కాన్, ఎంఆర్ఐ స్కాన్ చేయాలి. తలకు గాయాలైన వెంటనే డాక్టర్‌ను సంప్రదించి చికిత్స తీసుకోవాలి.

– డాక్టర్ మాచర్ల దిలీప్‌కుమార్, న్యూరోసర్జన్, మిర్యాలగూడ

అధికారులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ శ్రీనివాస్‌రావు

మిర్యాలగూడ : ఎన్నికల అధికారులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని ఆర్డీఓ జి.శ్రీనివాస్‌రావు ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో నోడల్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల అనుభవాలను దృష్టిలో ఉంచుకోని పొరపాట్లు జరగకుండా అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. నిత్యం అప్రమత్తంగా ఉండి విధులు నిర్వర్తించాలన్నారు. రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నిబంధనలను తప్పకుండా పాటించేలా చర్యలు చేపట్టాలన్నారు. విధులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. 85ఏళ్ల దాటిన వారు తమ ఓటును ఇంటి వద్దనే వేసే అవకాశం ఉన్నందన వారిచే దరఖాస్తు చేసుకునేలా చూడాలన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరిబాబు, ఎంఈవో బాలాజీనాయక్, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

విధుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదు

డిండి: ఉపాధి హామీ పథకం ఉద్యోగులు విధుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదని అడిషనల్ డీఆర్‌డీఓ, ప్రిసీడింగ్ ఆఫీసర్ నవీన్ ఉపాధిహామీ సిబ్బందికి సూచించారు. మండలంలో ఈ నెల 3వ తేదీ నుంచి 18వరకు ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశహాల్లో ఓపెన్‌ఫోరం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దుర్వినియోగానకి పాల్పడిన ఉపాధిహామీ సిబ్బంది నుంచి మొత్తం రూ. 23 వేలు రికవరీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఆయన వెంట అంబుడ్స్‌మెన్ గౌరి, డీపీఓ ఫయాజ్, ఏపీడీ రవీందర్, ఎంపీడీఓ డ్యానియల్, గంగరాజు, ఏపీడీఓ జయరాజు పాల్గొన్నారు.

వంటల పోటీలు

నల్లగొండ : పోషణ పక్షోత్సవాల్లో భాగంగా మంగళవారం భారత ఆహార సంస్థ ఆధ్వర్యంలో ఎఫ్‌సీఐ డివిజన్ కార్యాలయంలో వంటల పోటీలు నిర్వహించారు. చిరుధాన్యాలతో తయారు చేసిన వివిధ రకాల వంటకాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో డీఎం సుశీల్‌కుమార్‌సింగ్, ఏజీఎం రతీష్ చంద్రన్, రఘుపతి, కేఎస్‌కె. ప్రసాద్ పాల్గొన్నారు.



వంటలు రుచి చూస్తున్న అధికారులు

భవిష్యత్ ఉద్యమాలకు స్ఫూర్తి మల్లు స్వరాజ్యం



మిర్యాలగూడ అర్బన్ : స్వరాజ్యం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు



దేవరకొండ : మల్లు స్వరాజ్యం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : భవిష్యత్ ఉద్యమాలకు మల్లు స్వరాజ్యం స్ఫూర్తిగా నిలిచారని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య, డబ్బికార్ మల్లేశ్ అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మల్లు స్వరాజ్యం రెండో వర్ధంతి కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ముందుగా మల్లు స్వరాజ్యం చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టినప్పటికీ పేద కార్మిక వర్గాల కోసం అనేక పోరాటాలు సాగించారని గుర్తు చేవారు. పీడిత ప్రజల కోసం రాజీలేని పోరాటాలు సాగించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వరేపల్లి వెంకటేశ్వర్లు, సీఐటీయూ నాయకులు మల్లు గౌతం రెడ్డి, ముడావత్ రవినాయక్, మంగారెడ్డి, వరలక్ష్మి, రామ్మూర్తి, రాంరెడ్డి, బీబమ్మ, గోవర్ధన, వెంకన్న, రామచంద్రు, రామారావు, మల్లయ్య, పరశురాములు పాల్గొన్నారు.

దేవరకొండ : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం రెండో వర్ధంతిని మంగళవారం దేవరకొండ పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు నల్లా వెంకటయ్య మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. మల్లు స్వరాజ్యం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బిజిలి లింగయ్య, బుడిగ వెంకటేష్, ఇక్బాల్, నల్ల శ్రీను, లక్ష్మణ్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హాలియా : స్థానిక సబ్‌స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలకు బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ బాలునాయక్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సబ్‌స్టేషన్ పరిధిలోని విద్యుత్ తీగలను తాకుతున్న చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు 132 కేవీ సబ్‌స్టేషన్, ఈశ్వర్‌నగర్ నుంచి వచ్చే 33 కేవీ హాలియా ఫీడర్ విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు. సబ్‌స్టేషన్ పరిధి లోని హాలియా మున్సిపల్ టౌన్, అనుముల, ఇబ్రహీంపేట, అనుములవారి గూడెం, ఈశ్వర్ నగర్, మదారిగూడెం, పేరూర్ గ్రామాలతో పాటు హజారిగూడెం సబ్ స్టేషన్ పరిధిలోని హజారిగూడెం, అలీనగర్, నాయుడుపాలెం, చల్మారెడ్డి గూడెం, కొట్టాల, వీర్లగడ్డతండా, ఆంజనేయ తండా సరఫరా ఉండదన్నారు. విద్యుత్ గృహ, వాణిజ్య వినియోగదారులు, సహకరించాలని కోరారు.

ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని వినతి

మిర్యాలగూడ : ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు సక్రమంగా విధులు నిర్వర్తించడం లేదని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్‌లు అన్నారు. మంగళవారం నల్లగొండలో డీఈఓ భిక్షపతికి వారు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. మారుమూల గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లోని పేద విద్యార్థులకు విద్య నేర్పించాల్సిన ఉపాధ్యాయులు విధులకు సక్రమంగా హాజరుకాకపోవడంతో విద్యార్థులకు విద్యకు దూరమవుతున్నారన్నారు. అదేవిధంగా అక్రమ డిప్యూటేషన్లు వేయించుకోని ఇతర పాఠశాలలకు వెళ్తున్నారన్నారు. ఇప్పటికై న విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.



డీఈఓ భిక్షపతికి వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఓటు హక్కును వినియోగించుకోవాలి



మిర్యాలగూడ అర్బన్ : అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

హాలియా : ఓటు హక్కును అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ యాదయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సీహెచ్ రాజు అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపేట గ్రామంలో నాలుగో రోజు ఎన్ఎస్ఎస్ (జాతీయ సేవా పథకం) శిబిరంలో భాగంగా ప్రజలకు ఓటు హక్కుపై నిర్వహించిన అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు. అనంతరం ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా డిగ్రీ కళాశాల విద్యార్థులు గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని పలు వీధులో పిచ్చిమొక్కలను, చెత్తచెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మాధవి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సంగీతరావు, శంకరాచారి. మహేశ్వరి, ముస్లిం మైనార్టీ నాయకులు ఆంజాద్‌ఖాన్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగంపై అవగాహన

మిర్యాలగూడ అర్బన్ : మండంలోని యాద్గార్‌పల్లిలో నిర్వహిస్తున్న కేఎన్ఎం ఎన్ఎస్ఎస్ యూనిట్ శీతాకాల శిబిరంలో భాగంగా ఓటు హక్కు వినియోగంపై మంగళవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామంలోని యువకులకు వైద్యపరీక్షల్లో భాగంగా బ్లడ్ గ్రూప్ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ భిక్షమయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరకీ తమ బ్లడ్ గ్రూప్ తెలియాలని, ఆపద సమయంలో రక్తం అందిచేందుకు ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నర్సింగ్ కోటయ్య, ప్రధానోపాధ్యాయులు ఎం.వెంకటేశ్వర్లు, గ్రామ పంచాయతీ కార్యాదర్శి విజయ్, డాక్టర్ టీ రవి, సైదులు, ఝాఫర్, శైలజ, ఏఎన్ఎం అంజమ్మ పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ పోరాటం



మాట్లాడుతున్న పల్లా దేవేందర్‌రెడ్డి

మిర్యాలగూడ అర్బన్ : కార్మిక హక్కుల కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాడుతుందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలో నిర్వహించిన లైట్ మోటార్ వెహికిల్స్ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ యూనియన్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఎండి.సయీద్, నాయకులు లింగానాయక్, అస్గర్‌అలి, గోపాల్ నాయక్, వెంకన్న, జానయ్య, రఫీ, సురేష్, శ్రీనివాస్‌కుమార్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు కృషిచేయాలి

కొండమల్లేపల్లి : రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పలువురు నాయకులు బీఆర్ఎస్‌లో ఉండి పదవులు అనుభవించి ఇటీవల కాంగ్రెస్‌లో చేరడాన్ని ఆయన ఖండించారు. ఈ సమావేశంలో తులసిరాం, లింగంయాదవ్, వెంకటయ్య, సత్యం, చంద్రయ్య, యాదగిరి, నరేందర్, రజనీకాంత్, శ్రీనివాస్, వెంకటయ్య, పాండు , పాండునాయక్, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దస్రూనాయక్

ఎన్నికల నియమావళి పాటించాలి



మాల్ వెంకటేశ్వరనగర్‌లో వాహనాలు తనిఖీ చేస్తున్న డీఎస్పీ గిరిబాబు, సిబ్బంది

చింతపల్లి : గ్రామాల్లో ఎన్నికల నియమాళిని తప్పనిసరిగా పాటించాలని దేవరకొండ డీఎస్పీ గిరిబాబు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వరనగర్‌లో రిజర్వాయర్ వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బలగాల సిబ్బంది, స్థానిక పోలీసులతో హైదరాబాద్–నాగార్జునసాగర్ రాష్ట్ర రహదారిపై మండల పరిధిలో పోలీసు చెక్‌పోస్టును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రహదారిపై వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు వీడియో రికార్డింగ్ చేస్తున్నట్లు తెఇపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట సీఐ నవీన్‌కుమార్, ఎస్‌ఐ యాదయ్య ఉన్నారు.

దేవరకొండ : దేవరకొండ– కొండమల్లేపల్లి ప్రధాన రహదారిపై వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా పలు ద్విచక్ర వాహనాలతో పాటు కార్లను సీఐ నర్సింహులు తనఖీ చేశారు. ఎన్నికల కోడ్ కారణంగా రూ.50వేలు కంటే ఎక్కువ నగదు తీసుకెళ్లేవారు అందుకు సంబంధించి పూర్తి ఆధారాలు వెంట తీసుకెళ్లాలని సూచించారు.లేని పక్షంలో ఎన్నికల సంఘం,జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు ఉంటాయని అన్నారు.ఆయన వెంట సిబ్బంది. తదితరులున్నారు.

కొండమల్లేపల్లి తహసీల్దార్‌గా అనురాధ



బాధ్యతలు స్వీకరిస్తున్న అనురాధ

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి నూతన తహసీల్దార్‌గా అనురాధ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ తహసీల్దార్‌గా పని చేసిన జి.దివ్యారెడ్డి హెచ్ఎండీఎకు బదిలీ కాగా ఆమె స్థానంలో హైదరాబాద్ హెచ్ఎండీఏ నుంచి అనురాధ కొండమల్లేపల్లికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆమెకు స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఏపల్లి తహసీల్దార్ శ్రీనివాసరావు, ఆర్ఐ శ్యాంసుందర్‌రెడ్డి, ఎంపీఎస్‌వఓ శంకర్, సర్వేయర్ స్వప్న, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌యాదవ్, సంగీత, కవిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


మాడుగులపల్లి వాసికి కెమిస్ట్రీలో డాక్టరేట్



మాడుగుల నర్సింహ

మాడుగులపల్లి : మాడుగులపల్లి మండల కేంద్రానికి చెందిన మాడుగుల నర్సింహ రసాయన శాస్త్రంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ అందుకున్నారు. ఇండియన్ ఇన్స్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) ప్రిన్సిపాల్ సైంటిస్ట్ డాక్టర్ వెంకట నర్సయ్య పర్యవేక్షణలో 'స్టీరియో సెలెక్టివ్ సింథసిస్ ఆఫ్ లింగ్నిక్ యాసిడ్ డెరివేటివ్స్ సినకాల్ అండ్ డెవలప్‌మెంట్ ఆఫ్ సింథటిక్ మెథడాలజీస్' అనే అంశంపై ఆయన పరిశోధన పూర్తి చేశారు. నర్సింహ డాక్టరేట్ సాధించడంపై కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

కేంద్ర పథకాలతో అభివృద్ధి సాధ్యం



సమావేశంలో మాట్లాడుతున్న నివేదితారెడ్డి

త్రిపురారం : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాసంక్షేమ పథకాలతోనే అభివృద్ధి సాధ్యమని సాగర్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ కంకణాల నివేదితారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో 'లాభార్థి అభియాన్ సంపర్క్' కార్యక్రమంలో భాగంగా పార్టీ ముఖ్య కార్యకర్తలు, యూత్ సభ్యులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నివేదితారెడ్డి మాట్లాడారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీకి చెందిన సిద్ధాంతి కృష్ణ, త్రిపురారం గ్రామానికి చెందిన కర్ర జానకిరాం రెడ్డి, కంపాసాగర్‌కు చెందిన సైదులు, బొల్ల సైదులు, పలుగు తండాకు చెందిన పానుగోతు రాజేష్, మాటూర్ గ్రామానికి చెందిన సంపత్‌లు నివేదితా రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శిరిష, కటకం మల్లి ఖార్జున్, పానుగోటి హరీష్, సమర్థపు నర్సింహ, మెరుగు మహేష్, చెదురుపల్లి శ్రీనివాస్, కొప్పు సోమయ్య, నరేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

సమతుల ఆహారంతోనే ఆరోగ్యం



మిర్యాలగూడ టౌన్ : పరికరాలను అంగన్‌వాడీ టీచర్లకు అందజేస్తున్న సీడీపీఓ మమత



తిరుమలగిరి : గర్కనట్‌తండాలో చిన్నారితో అక్షరాభ్యాసం చేయిస్తున్న సీడీపీఓ పద్మావతి

మిర్యాలగూడ టౌన్ : సమతుల ఆహారాన్ని తీసుకుంటే ఎంతో ఆరోగ్యంగా ఉంటారని మిర్యాలగూడ అర్బన్ సీడీపీఓ మమత అన్నారు. మంగళవారం అర్బన్ ఐసీడీఎస్ కార్యాలయంలో అంగన్‌వాడీ టీచర్లకు పోషణపక్షం కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అదే విధంగా అంగన్‌వాడీ సెంటర్లకు నాలుగు రకాల మదర్ అండ్ చైల్డ్ వేయింగ్ స్కేల్స్, ఇన్ఫాంటో మీటరు, సాల్టర్ స్కేల్స్, స్టేడియో మీటరు(బరువులు)తీసే పరికరాలను అందజేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రేవతి, రాధిక, మాధవి, సుశీల, పద్మ, లీలాకుమార్, నజీమాబేగం, అంగన్వాడీ టీచర్ల బొందు పార్వతి, నిర్మల, తూడి అరుణ, నాగమణి, ప్రమీల, విజయ తదితరులున్నారు.

డిండి : పోషకాహారంతోనే ఆరోగ్యంగా ఉంటారని దేవరకొండ సీడీపీఓ అనురాధా సూచించారు. మంగళవారం మండల పరిధిలోని తవక్లాపూర్, రాశ్యతండా అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించిన పోషణ పక్వాడా కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా చిరుధాన్యాలు, పండ్లు, కూరగాయలు, ఆకుకూరల ఆహారంలో ఉండే పోషక విలువల గురించి ఆమె బాలింతలు, గర్భిణీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ ఖాతీజాభేగం, అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌లు రమణ, రేణుకారెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు విమల, రమావెంకట్, శోభా, సరస్వతి, ఆయాలు పాల్గొన్నారు.

పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలి

దేవరకొండ : గర్భిణులు, బాలింతలు, చిన్నారులు అంగన్‌వాడీల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఐసీడీఎస్ సీడీపీఓ అనురాధ అన్నారు. మంగళవారం దేవరకొండ మండల పరిధిలోని ముదిగొండ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ పక్షోత్సవాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ చిట్టెమ్మ,అంగన్‌వాడీ టీచర్లు, తదితరులున్నారు.

అడవిదేవులపల్లి : మండలంలోని జిలకరకుంట తండా అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ నాగమణి మాట్లాడారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఉపేందర్ గర్భిణులకు రక్తపరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సరిత, నగ్మా, శోభ, రమాదేవి, మనమ్మ, హెల్పర్లు రోజా, కళావతి, గిరిజతో పాటు పలువురు వైద్య సిబ్బంది, గర్భిణీలు, బాలింతలు, బాలికలు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో సంపూర్ణ పోషణ

కొండమల్లేపల్లి : చిరు ధాన్యాలతో సంపూర్ణ పోషణ అందుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తిప్పర్తి రాధ అన్నారు. పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని 2వ అంగన్‌వాడి కేంద్రంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గర్భిణులు, బాలింతలకు పోషకాహార ప్రాధాన్యతను వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ కె.శోభ, సీహెచ్.మాణిక్యమ్మ, ధనమ్మ పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యం పదిలం

వేములపల్లి : ప్రతి ఒక్కరూ చిరుధాన్యాలను ఆహారంగా తీసుకుంటే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని సీడీపీఓ చంద్రకళ అన్నారు. మంగళవారం పోషణపక్షం కార్యక్రమంలో భాగంగా మాడుగులపల్లి మండల కేంద్రంలోని అంగన్‌వాడీలో చిరుధాన్యాలపై గర్భిణులు, బాలింతలకు, చిన్నారులకు అవగాహన కల్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ నాగమణి, అంగన్‌వాడీ టీచర్లు మరియమ్మ, సుశీల, ఆశా వర్కర్ పుష్ప, గర్భిణీలు, బాలింతలు ఉన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీఓ గంధం పద్మావతి అన్నారు. పోషణ్ అభియాన్‌లో భాగంగా మంగళవారం మండలంలోని గర్కనట్‌తండా అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన, అక్షరభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ యాదమ్మ, అంగన్‌వాడీ టీచర్, గర్భిణి స్త్రీలు, బాలికలు పాల్గొన్నారు.